# స్వీయ చరిత్రలు
# వలసకాలపు ఆంధ్ర సమాజం


వకుళాభరణం రాజగోపాల్

అనువాదం

దుర్గెంపూడి చంద్రశేఖర రెడ్డి



ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | vii |
| | విషయ పరిచయం | 1 |
| 1. | స్వీయ చరిత్రలు – సైద్ధాంతిక అంశాలు :<br>తెలుగు స్వీయచరిత్రల అధ్యయన ఆవశ్యకత | 11 |
| 2. | వలసవాద మేధావులు : తొలినాటి రెండు ఆత్మకథల విశ్లేషణ | 53 |
| 3. | తెలుగులో ఆధునికతా ప్రవేశం : వీరేశలింగం ప్రమేయం | 97 |
| 4. | వలసవాద ఆధునికత అంచులమీద :<br>రెండు 'సాంప్రదాయిక' ఆత్మకథల విశ్లేషణ | 153 |
| 5. | ఆత్మకథా రచనలో ఆలంకారిక వ్యూహం : సత్యవతి | 200 |
| 6. | ఒక జాతీయవాది ఆత్మకథ | 240 |
| 7. | ఉపసంహారం | 255 |
| | ఉపయుక్త గ్రంథసూచి | 259 |

### అధ్యాయం -1

# స్వీయ చరిత్రలు – సైద్ధాంతిక అంశాలు, తెలుగు స్వీయచరిత్రల అధ్యయన ఆవశ్యకత

**ఈ** సిద్ధాంత వ్యాసంలో పంతొమ్మిదవ శతాబ్దము, ఇరవైయవ శతాబ్దపు పూర్వభాగానికి చెందిన తెలుగు స్వీయచరిత్రా సంప్రదాయాన్ని సూక్ష్మంగా పరిశీలించదలచుకున్నాను. ఆ సంప్రదాయంలోని నిర్దిష్టలక్షణాలపై వ్యాఖ్యానించదలచుకున్నాను. భారతదేశంలో తెలుగు భాషావ్యవహారప్రాంతంలో స్వీయత్వం (selfhood) గురించి మారుతున్న అభిప్రాయాలను చర్చించదలచు కున్నాను.

ఇంతవరకు తెలుగులో రచించిన ఆత్మకథలను ఆంధ్రదేశ సామాజిక చరిత్ర రచనలో ఉపయోగించుకొనే ప్రయత్నం అంతగా జరగలేదు. ఆ ఆత్మకథల ఆధారంగా వలసకాలంలో ఆ ప్రాంత సామాజిక చరిత్ర పునర్నిర్మాణానికి నేను ప్రయత్నిస్తున్నాను. ఈ అధ్యయనంలో భాగంగా వలసపూర్వ భారతదేశంలో స్వీయత్వ (selfhood) భావనలను, తమ సమకాలంలో వ్యక్తులు మారుతున్న సామాజిక సందర్భాల్లో తమను, తమ పాత్రను కొనసాగింపు లేదా మార్పు దృష్ట్యా ఏ విధంగా అర్థం చేసుకున్నారో కూడా పరిశీలిస్తాను.

పందొమ్మిదో శతాబ్దంలో భారతీయులు ఆత్మకథలు రాసుకోవడానికి ప్రేరణ నివ్వడంలో పాశ్చాత్య ప్రభావం కీలకమని పూర్వ అధ్యయనాలు చెప్తున్నాయి. ఐరోపా ఆధునికతా సందర్భంలో ఆత్మకథారచన భాగమన్నది వాస్తవమే అయినప్పటికీ, పందొమ్మిదో శతాబ్ది నుండి భారతదేశంలో ఆత్మకథా రచన అధికమవడం నిర్వివాదాంశమే అయినప్పటికీ భారతీయులు తమ స్వీయ ప్రాతినిధ్యవాంఛను

ఎలా ప్రకటించారన్న విషయాన్ని పరిశీలించే క్రమంలో పూర్వ అధ్యయనాలను ప్రశ్నించవలసి వస్తుంది. పాశ్చాత్య ప్రభావ దృష్ట్యా గతకాలపు స్వీయప్రాతినిధ్య పద్ధతులలో ఎటువంటి మార్పు జరిగిందన్న విషయంపై ఈ ప్రశ్న వెలుగును ప్రసరిస్తుంది. పందొమ్మిదో శతాబ్ది ఆరంభం నుండి ఆత్మకథారచన అనే ఈ నూతన ప్రక్రియ ప్రారంభమైనప్పటికి, అది ఒక సంప్రదాయంగా ఇరవయ్యో శతాబ్దిలోనే రూపుదిద్దుకుంది. సాంప్రదాయిక కవులనుండి పాశ్చాత్య భావప్రేరితులైన సంఘ సంస్కర్తల వరకు, జాతీయవాద రాజకీయ నాయకులనుండి దాదాపు సాధారణ వ్యక్తుల వరకు ఎందరో ఇరవయ్యో శతాబ్దంలో స్వీయ చరిత్ర రచనా ప్రక్రియను ఉత్సాహంగా చేపట్టారు. అయినప్పటికీ తెలుగులో కాని, ఇతర భారతీయ భాషల్లో కాని వివిధ పాశ్చాత్య, యూరోపియన్ సంస్కృతుల్లో ఉన్నంతగా స్వీయచరిత్ర రచన జరగలేదన్నది వాస్తవం.

తెలుగు ఆత్మకథల అధ్యయనావసరాన్ని చర్చించే ముందు, పాశ్చాత్య ఆత్మకథా ప్రక్రియ విషయంలో ప్రస్తుత సైద్ధాంతిక అవగాహనలను సమీక్షిస్తాను. పాశ్చాత్యేతర ఆత్మకథా సంప్రదాయాల అధ్యయనానికి పాశ్చాత్యసిద్ధాంత ప్రాసంగికతను పరిశీలించడానికి ఈ సమీక్ష అవసరం. పాశ్చాత్యేతర ఆత్మకథల అధ్యయనంలో అనేక సూక్ష్మ పరిశీలనాత్మక ప్రశ్నలు అడగడంలో పాశ్చాత్య సిద్ధాంత పరిచయం తోడ్పడుతుందన్న అభిప్రాయంతో ఈ సమీక్షకు పూనుకుంటున్నాను. అదనంగా గత ఆరు దశాబ్దాల కాలంలో ఆత్మకథాధ్యయనాల క్షేత్రంలో రూపుదిద్దుకున్న వివిధ విద్వత్సంప్రదాయాల క్రమంలో నా అధ్యయనం స్థానాన్ని గుర్తించడంలో కూడా ఇది నాకు తోడ్పడుతుంది.

## 1.1. తాను, కథనం, ఆత్మకథ

ఆత్మకథలో ప్రాతినిధ్యం వహించే వ్యక్తి ఏ శైలిలో తన కథను రాస్తాడో, ఆ రాయడానికి ముందే సంపూర్ణంగా రూపుదిద్దుకొని, అతని అస్తిత్వంలో భాగంగా ఉంటుంది అనేది సాంప్రదాయిక ఆత్మకథా సిద్ధాంత అవగాహన.[1] మరింత ఇటీవలి సిద్ధాంతాలు ఈ దృక్పథాన్ని మూలమట్టుగా పునర్నిర్మించాయి. స్వీయత్వం (selfhood) భాషలో వ్యక్తీకరణ కంటే ముందే ఉండడం కాదు, వాస్తవంగా గణనీయంగా దాని ద్వారానే రూపుదిద్దుకుంటుందని వాదిస్తుంది.[2] ఈ పద్ధతిలో వ్యక్తి నిర్దిష్ట అనుభవాలను గురించి మాట్లాడే ఏకైక విధానం ఆ నిర్దిష్ట అనుభవాలు ప్రేరేపించే, ఆలోచింపజేసే